# పనివాడు

**శ్రీ కొమరవోలు**

"ఏమిరా! మార్షల్! కొత్తగా పురుగునాకిపోయావు! మొగం చూపడంకూడా మానుకున్నావే! ఎక్కడైనా చక్కర్ కొట్టివచ్చావేమిటి?" అన్నాడు రామేశం నన్ను చూడ్డంతోనే.

చాలారోజులైంది నేను వాళ్ళింటికి వెళ్ళి. ఈమధ్యనే కుటుంబాన్ని తీసుకువచ్చాడని తెలిసి, ఒకసారి వెళ్ళి వాళ్ళ 'క్వీన్'ని సందర్శించివద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా, తీరి చస్తేగా!

"ఏం చేసేదిరా! కమోడోర్! ఈ కొత్త కమాండరు వచ్చిందగ్గర్నుంచి ఊపిరాడ్డం లేదంటే నమ్ము. యమదూతలువచ్చి పరలోకాని కాహ్వానించినా 'ఇప్పుడు తీరిక లేదు. నాలుగురోజు లుండిరండి' అనవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి." అన్నాను నేను కుర్చీ దగ్గఱగా లాక్కుంటూ.

"పద్మా! 'సూర్యం' వచ్చాడు, చూడు! సిగ్గుపడనక్కరలేదులే! మనవాడే! చిన్నప్పుడు స్కూల్లో నేకాక యిప్పుడు ఉద్యోగంలోకూడా సహయాత్రికుడు లాగా నడుస్తున్నాడు—కొంత కాఫీ చేసిపెడితివా! — బొగ్గులు లేవని భయపడ నక్కరలేదులే! హీటరు చేయించుకుని వచ్చాడు... టెస్టు చెయ్యి!... బుచ్చిగా షేడీ అన్నట్టు" అంటూ నా చేతులలో హీటరు తీసుకుని భార్యకిచ్చాడు.

"సైతానుజీతం...పద్మో తారీఖుకల్లా పరిగెత్తుకు పోతుందోయ్ చేతుల్లోనించి... ఏమిటోయి అంత తీరుబడిలేని పనీ!" అన్నాడు రామేశం.

"ఏమీ అని నిలవదీసి అడిగితే ఫలానా అని అజమాయిషీ లెక్కలు చెప్పడంకూడా దుర్ఘటమే! మనుష్యులైతే మంచానబడ్డా, కుంచానబడ్డా, డాక్టరుగారు రోగమేదో గుర్తించడానికి, ఏండ్లతరబడి తీసుకుంటూనైనా, కొంత అవకాశం కల్పిస్తారు. ఈ మిషను లట్లాగాదే. చెప్పడానికి వాటికి నోళ్ళు లేవాయె; స్విచ్చివేస్తే దీపం ఆరిపోయినట్లు, బాధవస్తే తక్కువని ఆగిపోవడం మాత్రమే వాటికి తెలుసు. దానికి ఏం ఉప్పలాయి వచ్చిందో కని పెట్టేసరికి మన తలప్రాణం తోకకు వస్తుంది. అవునంటావా, కాదంటావా?" అన్నాను.

"చాలా దుఃఖకరమైన సంగతే" అని సానుభూతి చూపించాడు రామేశం.

"చూడరా! మార్షల్! ఇవాళ ఒక "స్పీటీ" ఇన్స్పెక్షనుకు వచ్చింది. అంతా పూర్తి అయిందనుకుని రిపోర్టుమీద సంతకం పెట్టబోతూ ఉంటే, తక్కున ఆగి ఊరుకుంది. మళ్లీ స్టార్టు చేశాను. ఒక్క నిమిషం పనిచేసి, దాని సిగదరగా మళ్ళీ మూడంకె వేసింది. ఎలెక్ట్రిక్ కనెక్షనులో లోపమేమోనని తెగగాలించాను; "ప్లగ్గు"లకుచక్కగా "స్పార్కు" వస్తున్నది; పెట్రోలూ సరిగానే వస్తూఉన్నది; "కార్బ్యురేటర్లు" అఖండంగా పనిచేస్తున్నాయి. "లోడ్డు" లేకుండాకూడా, మిషను మాత్రం, నిమిష నిమిషానికీ ఆగిపోతూ నానా అవస్థా పెట్టసాగింది." అంటూండగానే "ఇంజను అంతా విప్పి మళ్ళీ బిగించకపోయావ్" అన్నాడు రామేశం.

"ఇంకా చెప్పాలా! ప్రతీ పార్టూ విప్పి శుభ్రంచేసి మరీ బిగించాను. మళ్ళీ యథాప్రకారమే. దానిమూలంగా "హాంగరు"లో ప్రోగ్రాను స్థంభించిపోయింది. దాన్ని వెంటనే తేమిల్చిపం పెయ్యమని సార్జెంటు లగాలిగీలు చేయ నారంభించాడు. పైవాళ్ళకు ఏర్ క్రాఫ్టు బయటికి పోతే దనే కనిపిస్తుంది బ్రహ్మాండమైన క్వశ్చను మార్కు. దానికోసం ఎంత తంటాలు పడుతున్నామో, ఎన్ని గేలనుల చెమట ఓడుస్తున్నామో ఎవ్వడికీ పట్టదు. ప్రాణం చాలా బేజారై పోయిందంటే నమ్ము" అన్నాను, విసుగుదలతో.

"నిజమేనోయి —చాలా కష్టదినాలు వచ్చాయి. మాటమీద మాట వచ్చి, యివ్వాళ పద్మా నేనూ, భోజనాలదగ్గిఱ, సర్కారు నౌకరీ ఎలా ఐపోయిందో చర్చిం



# తీయబడలేదు

## వెంకటసుబ్బారావు

చూస్తున్నాము. నేనన్నానుకదా 'ఇంట్లో ఉప్పూ, పప్పూ, బియ్యం, నెయ్యీ, మిరపకాయలూ, అయిపోయినసంగతికూడా చెప్పకపోతే ఏం చావనూ? ప్రతీ డబ్బాలోనూ, ప్రతీ రాచ్చిప్పలోనూ, తలకాయ పెట్టి చూసి, అయిపోయిన వస్తువుల్ని కూడా ఎక్కడ తనిఖీ చేయనూ?



అసురుసురై అన్నానికి వస్తే, ఉప్పులేనికూరా పప్పులేని చారూ అసలో ఇంతపోస్తివి. ఏమంతతీరికలేని ఉద్యోగం వెలిగిస్తున్నావు గనుక, యీమాత్రం చెప్పడానికి కూడా వాగాయిత్యం కావడానికి' అని కసురుకున్నాను. అందుకు బదులు పద్మ ఏమన్నదో తెలుసునా? దాని సమాధానం వింటే నాకు వాగ్బంధన మైనట్లే, నీకు దిగ్బంధనంకూడా ఔతుంది" అన్నాడు రామేశం ఆవేశంతో.

"ఏమన్నారేమిటి?" అన్నాను ఆశ్చర్యంతో.

"ఏమనడ మేమిటి? మన బ్రతుకంతా కడిగి బయటపెట్టింది. నీవూ, నీ ఆఫీసర్లూ, వారిపైకమాండర్లూ కలిసి గింజుకున్నా సమాధానం చెప్పలేని ప్రశ్న వేసింది. దానితో నేను నిర్విణ్ణుడినైపోయి, కళ్లు ఒప్పజెప్పి, నేరస్థుడిలాగా ఊరుకున్నాను." అన్నాడు రామేశం.

అది యెంత ఘనమైన ప్రశ్నో అని నాకూ విస్మయం వేసింది. అది ఏమై ఉంటుందా అని బుర్రలో నాలుగుదెసలకూ చారులను పంపించి పరిశోధన చేయించాను. ఎక్కడా అంతుపట్టేలాగా లేదు. పోనీ, ఏమి టది అని కుండ బద్దలు కొట్టి అడిగివేస్తే...ఆడదాని ప్రశ్న అమాత్రం కూడా ఊహించుకోలేక పోయావా, అని హేళన చేస్తాడేమో అనుకున్నాను మొదట్లో, కాని ఉన్నకొద్దీ ఉండబట్టలేక

"ఏమిటా ప్రశ్న" అన్నాను అతనితో.

"ఎందుకూ! దానినోటనే వినిపిస్తానుండు. పద్మా!" అన్నాడు బిగ్గరగా మిత్రుడు.

"ఇదిగో! అయిపోయింది. వల్లార పోస్తున్నా! పట్టుకొస్తున్నా" అని మరో నిమిషంలో కాఫీ మూడు కప్పులు "ట్రే"తో తెచ్చి 'టీపాయి' మీద పెట్టారు పద్మాదేవి.

"నీవుకూడా కూర్చో! ప్రొద్దున నీవు నన్ను వేసిన సవాళ్ళను గురించి సూర్యానికి చెప్పాను. అతనుకూడా వాటిని వినాలని చాలా కుతూహల పడుతున్నాడు. నేను వాటికి సమాధానం చెప్పలేకపోయాను. అతనైనా చెప్పగలడేమో చూస్తాను." అని రామేశం ఆమెవంక చూశాడు.

"అదేమిటండీ! ఇంట్లో లక్షు అనుకుంటాం. అయిన మాటా, కాని మాటా, అన్నీ అందరికీ టముటమా వేసి, నన్ను వీధిలోకి లాగడం ఏం బాగుంటుంది? ఇందుకేనా నన్ను పిలిచింది?" అని లేచి పోబోయారు పద్మ.

"లేదు! పద్మా! కోపగించకు! సూర్యం సంగతి నీకు తెలియదు. అతడు మన ఇంట్లో మనిషే అనుకో. నాకు ముఖ్యమైన ప్రాణస్నేహితుడు. నీకు అన్నలాంటి వాడు. మీ అన్నయ్యతో ఎంత చనువుగా

మాట్లాడతావో, నూర్యంతో నూ అంత చనువుగా మాట్లాడవచ్చు. ఒకవేళ మీ మాటలు వికీభవిస్తే, అతడు బావవరసనుబట్టి నా భరతం పట్టనూవచ్చు. నిజంగా అతను కూడా వినడానికి ఉత్సాహం చూపి నోరు తెరిచి అడిగాడు కనుక, నిన్న మళ్ళీ ఆ మాటలు చెప్పమన్నాను. ఇంకోవిధంగా అనుకోకు." అన్నాడు లాలనగా భార్యతో రామేశం.

"ఇందులో ఎవరేవిధంగా అనుకోడానికీ, దొంగతనమూ, భంగపాటూ, ఏమీ లేదు. తెలిశో, తెలియకో, నేను ఉన్నమాటే అన్నాను. ఉన్నమాట అంటే ఉన్న ఊరు అచ్చిరానిమాట నిజమేకదా!" అన్నారు పద్మ ముభావంగా.

"అయినా మీరంత మనసు కష్టపెట్టుకుంటా రెందుకు? అంటే కోపంవస్తుందేమో కాని, బావగారికి ఆఫీసుపనిమీద ఎంత శ్రద్ధో, ఇంటిపనిమీదా అంతే శ్రద్ధ. ఆయనగారితో ఇన్నాళ్ళనించి మసులుతూ ఉన్న నాకీ విషయాలేమీ కొత్తగాదు." అని పద్మగారికి కొంచెం మద్దతిచ్చాను. దానితో కొంచెం ఊపిరి పోసుకొని ఇలా అన్నారు ఆమె.

"ఆమాటే నేనూ అన్నాను. దానికి వారింత రాద్ధాంతం చేస్తున్నారు. వారి అభిప్రాయంలో ఆడవాళ్లు ఇంట్లో, ఏమీ పనిచేయకుండా, సోమరిపోతుల్లాగా, నిద్రపోతూ ఉంటారనీ, వాళ్లు బేఫర్వాజీవాలనీన్నీ"

"అదే నేనూ చెప్పాను గా—ఆఫీసులో తమక్రింద పనివాళ్ళమీద అడే జావులు, బడే జావులూ, లగాయించే అలవాటు, బావగారు ఇంట్లోకూడా చెలామణీ చేస్తున్నారు. పైపైన తిరుగుతూ కర్రపెత్తనం చెలాయించే బడాసాబులకు, ఎంత ఎముకలు విఱుచుకుంటే విస్తట్లోకి మెతుకులు వస్తాయో, అన్న సంగతి 'ఎలా నాటుతుంది గనుక" అని మఱికొంత పద్మగారికి ఉత్సాహకరంగా అన్నాను.

"ఆ విషయమే నేనూ అడిగాను ప్రొద్దున. తామేదో ఊపిరాడకుండా రాత్రింబగళ్లు పనిచేస్తూ ఉన్నామని, తిండి వేళకు ఇంటికివస్తే ఉప్పులేని కూరా, పప్పులేని చారూ ఆకులో పారేశాననీ విసుక్కున్నారు మీ బావగారు. ఇంట్లో గింజ లుడకేసి పెట్టడానికీ, లేని వస్తువులను గుఱించి చెప్పడానికీకూడా నాకు తీరుబడి, బాధ్యతా లేకపోతే, లక్షలాది విలువగల సర్కారు విమానాలను కాపాడే తమకెంత బాధ్యత ఉండాలో నేను గుర్తించడము లేదనీ, ఇంకా ఏమేమో ఉపన్యాసమిచ్చారు. సైతాను జీతపు డబ్బులు పదో తారీఖుతోనే హరించిపోతాయనీ పాటికి పదిసార్లు తామే అనుకుంటూన్న మాటలు చెవులారా వింటూ కూడా, ఇంట్లో ఇది అయిపోయిందనీ, అది అయిపోయిందనీ, వారిని ఇంకా ఏమి వేధించను; ఏది ఉంటే అదే వేసుకుతిని కాలం గడుపుకుందామని ఎలాగో ఉప్పో పప్పో విస్తట్లోకి తెస్తూన్న నా పాట్లు గమనించకుండా వారలా అనేశారు. నేనూ ఉప్పూ కారం తినేదాన్ని కనక మనసులో కష్టంవేసి ఏమన్నా అంటే అనీ ఉండవచ్చు" అన్నారు పద్మ.

"అందులో తప్పేమున్నదండీ! బావగారు ఎంత కష్టపడి పోతున్నారో, మా లాంటివాళ్ల ముందర చెప్పుకుంటే తెలుస్తుంది గాని, ఏమీ ఎఱుగని స్త్రీలముందట బడాయిలు కొట్టుకుంటే ఏమి తేలుతుంది గనుక?" అన్నాను నేను.

"అందుకే ఉన్నమాటంటే ఉన్న ఊరచ్చిరాదన్నాను. నే నీమాట అన్నమాటయితే నిజమే. 'మహాభాగా! మీరింత తీరుబడిలేని పనిలో మునిగి సతమతమౌతున్నారని నే నెన్నడూ కలైనా కనలేదు. నిజానికి పరీక్షిస్తే, మేము చేసే చాకిరిలో శతకోట్యంశమైనా, మీరు, మీరే కాదు, మీలో ఎవరూ చేయడం' లేదన్నాను. దానిమీదట వారు నవ్వుకున్నారో, కోపగించుకున్నారో కాని "వట్టి బూకరింపు మాటలంటే కాదు. మాటలు ఋజువుచేసుకోవాలి" అన్నారు అని పద్మ జరిగిన వృత్తాంతం నివేదించారు.

మీరేకాదు—మీలో ఎవరూ చేయడం లేదనేమాట వినేసరికి ఉలిక్కిపడ్డాను. అస్థిజన్మం ధారబోస్తూ, తిన్న తిండికూడా ఒంటపట్టకుండా, యిరవైనాలుగు గంటలూ మేముచేసే కష్టాన్ని గడ్డిపరకక్రింద కట్టేసి, చివరకు నాలాంటి కష్టజీవిని, కూడా సోంబేరి చక్రవర్తిగా నిరూపిస్తున్న పద్మాదేవిగారి మాటల్ని నేనూ అటుమీదట హర్షించలేకపోయాను.

"బావగారు యధార్థమే పలికారు. ఋజువు చేసుకోలేనిమాటలన్నందువలన లాభమేమిటి?" అన్నాను మృదువుగా. దానితో దెబ్బతిన్న లేడిలాగా చెంగుమంటూ, "ఋజువు చేసుకోలేని మాటలు ఎవరివండీ? వారివా? నావా? ముమ్మాటికీ,

(48 వ పేజీ చూడండి)

గనోక్వేల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశీ, రాజమండ్రి.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
తెల్ల వెండ్రుకలను పోగొట్టును
రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము. మా సువాసనగల "మహా మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులరానీయదు "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 9-0-0 సగము నెరిసివుంటే, ఒకసీసా రూ 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 7/- 3 సీసాలు రూ 18/- ఇది పని చేయదని నిరూపించిన రూ 500/-
INDRA LABORATORIES,
P. O. Raj Dhanwar (H, Bhag)



# పనిలేదు తీరుబడిలేదు

(26-వ పేజీ తరువాయి)

చెయ్యిమాట్లకూ, యీ (*Twenty - Four - hours - Government - Servants*) ఇరవైనాలుగు గంటలూ సర్కారు నౌకర్లమని చెప్పుకుంటూ, తామేదో ఘనకార్యాలు చేసి పుల్లారు తూటు పొడుస్తున్నామనుకుని విజృంభించే "ఏరోఫ్లర్స్" మహానాథులంతా, వారి భార్యలు, రోజూ ఇంట్లోపడే పాట్లలో కోట్యంశముకూడా పడడంలేదనీ, గవర్నమెంటు వీరికి దండుగ జీతాలిస్తున్నదనీ, ఢంకా బజాయించి చెప్పగలను. కాదనగలిగితే అనండి మీరు" అన్నారు పద్మ.

"మీ మనస్సు నొప్పిస్తానేమో అని జంకుతున్నానుకాని, ఇంకెవళ్ళైనా యీ మాటలనిఉంటే, ఇదంతా పచ్చి బూకరింపు అనడానికి ఏమాత్రం జంకేవాణ్ణికాను" అన్నాను బలవంతంగా.

"ఇప్పుడా మాటలు ఇక్కడ అన్నా ప్రమాద మేమీలేదులేవోయి. పద్మాదేవి విస్తట్లో పెట్టిన పదార్థాలవలెనే, అంటున్న మాటలుకూడా ఉత్తుత్తివనుకుని సమ్మతించి చప్పట్లుకొడదాం"అనినవ్వేశాడురామేశం.

దానితో కోపం తెచ్చుకున్నారు, పద్మకు ముఖం నిండా రక్తం పోటు పొడిచింది. కాని ఒక్కసారిగా లేని బలవంతపు మందహాసాన్ని ముఖంమీద విరియజేశారు. రక్తశిలాతటములమీదనుండి క్రిందికి జారే తెల్లని జలపాతపు తుంపురు తెరలను జ్ఞాపకానికి తెచ్చింది కోపమూ, నవ్వూ చిందులాడినవారి ముఖము.

"చప్పట్లు కొట్టండి. నా ప్రశ్నలకు సమాధానమిచ్చి మరీ చప్పట్లు కొట్టండి. అంతా అయిన తరువాత కొట్టవలసినవాళ్లు మీరో, నేనో తేల్చుకుందాం" అన్నారు ఉద్రేకంతో పద్మ.

"ఇదేదో విశేషమేనోయ్. కానీ తమాషా చూదాం" అన్నాడు రామేశం. కుర్చీ దగ్గరకు యీడ్చుకున్నాడు.

"అలా కాదు. చెరొక కాగితం, పెన్సలూ తెచ్చుకోండి, నే నిచ్చే "వర్కింగు" చేసిపెట్టండి శ్రమ అనుకోకుండా" అన్నారు పద్మ.

ఇద్దరమూ కాగితాలూ పెన్సిళ్ళూ తీసుకున్నాము. పద్మ తిరిగీ అడిగారు

"రోజూ మీ ఆఫీసు ఎన్ని గంటలనుంచి ఎన్ని గంటలదాకా? మధ్యన 'తేనీరు' సాపడే వ్యవధి ఎంత? కొంచెం సెల వీయండి"

"ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకూ ఆఫీసు—మధ్యన అర గంట టీ టైము—" అన్నాను నేను.

"సాలు సరి సెలవ లెంతండి?"

"రెండు నెలలు"

"క్యాజువల్లీవో?"

"30 రోజులు"

"అయితే వేసుకోండి" అని వారు చెప్పకపోయిన లెక్కప్రకారం సంవత్సరం అంతటకీ మేము పనిచేసిన రోజుల వివరాలన్నీ యీ క్రిందివిధంగా తేలినై.

| | ఆయం రోజులు | | పనిచేయకుండా వ్యయంచేసిన రోజులు | |
|---|---|---|---|---|
| (1) సంవత్సరానికి రోజులు | 365 | | | |
| (2) అందులో సాలుసరి సెలవులు | | ... | 60 | |
| (3) ,, ప్రయాణపురోజులు | | ... | 10 | (సగటున) |
| (4) ,, క్యాజు అల్ లీవు | | ... | 30 | |
| (5) ,, పై సెలవులను మినహాయించి తతిమ్మా ఆదివారాలు | | ... | 40 | |
| | | మొత్తం | 140 | |
| శేషం | 225 | | | |
| (6) శేషంలో రాత్రికాలం $\frac{1}{2} \times 225$ | | | 112 | |
| (7) శేషంలో రోజు 1 కి. పనిచేయనికాలం. | | | | |

| | గంటలు |
|---|---|
| ఉదయం | 6-7 = 1 |
| సాయంత్రం | 1-6 = 6 |
| టీ టైము | = $\frac{1}{2}$ |
| మొత్తం | $7\frac{1}{2}$ |

| | | | | |
|---|---|---|---|---|
| 225 × $7\frac{1}{2}$ గంటలు అనగా | | ... | 70 | రోజులు |
| (8) శేషంలో గజెటెడ్ సెలవలు | | ... | 20 | |
| (9) ఆసుపత్రిలో ఉన్న రోజులు | | ... | 20 | (సగటున) |
| (10) వార్షికోత్సవాలూ, పై ఆఫీసర్ల తనిఖీలకుగాను ఇచ్చిన సెలవులూ (సగటున) | | ... | 5 | |
| | | 225 | 227 | |
| సంవత్సరానికి. వెరశి | | 365 | 367 | |
| కాబట్టి సంవత్సరానికి రోజులు | | | 365 | |
| పై లెక్కనుబట్టి విశ్రాంతి. సెలవలు, జబ్బుచేసినరోజులు పబ్లికు సెలవలతో పనిచేయకుండా గడిపినరోజులు. | | | 367 | |

"ఈ లెక్కలు ప్రతీ ఫోర్ మేన్‌కూ యథార్థంగా అనుభవంలో ఉన్నవే. ఇప్పుడు తేల్చండి. 24 గంటలూ రెక్కలుముక్కలు చేసుకుని చెమటోడ్చి చాకిరీ చేస్తున్న ఆసాములు, మగవాళ్లో లేక నాగాకూడా లేకుండా ఇంట్లో సతమత మాతున్నది వాళ్ళ భార్యలో ధైర్యంఉంటే చప్పట్లు కొట్టి చెప్పండి" అన్నారు పద్మ గంభీరంగా. శిలా ప్రతిమలమై పోయామంటే నమ్మండి. ★




Edited Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras